క్లుప్తంగా

జ్యోతిరావుపూలేను స్మరించుకోవాలి

హుజూరాబాద్: మహాత్మా జ్యోతిరావుపూలే జయంతోత్సవాలను విజయవంతం చేయాలని జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ కోరారు. బుధవారం హుజూరాబాద్‌లో మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం మూఢనమ్మకాలను పారదోలి ప్రజలను జాగృతం చేస్తూ పూలే జీవితాంతం పోరాడారని అలాంటి మహాత్ముని జయంతోత్సవాల్లో అన్నివర్గాల, మతాల ప్రజలు పాల్గొని ఆయనను స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో అంబేడ్కర్ జయంతోత్సవ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఖలీద్ హుస్సేన్, పూలే విగ్రహ కమిటీ అధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్, పూలే కమిటీ ఉపాధ్యక్షుడు ఇప్పలపల్లి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవానికి రావాలని ఆహ్వానం

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో నిర్వహించే వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవానికి రావాలని కోరుతూ గ్రామస్తులు బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ఆహ్వానం అందించారు. కార్యక్రమంలో పూజారి బైరి కృష్ణమూర్తి, మునిగాల రాజేందర్, కోలపురి శ్రీకాంత్, వెల్మ రఘుపతిరెడ్డి, జంపాల ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం కేటాయించడంపై హర్షం

మానకొండూర్: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో హాకా ఆధ్వర్యంలో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రాన్ని మానకొండూర్ సొసైటీకి కేటాయించడం పట్ల సహకార సంఘ డైరెక్టర్ వాల అంజుత్‌రావు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు పాలకవర్గ సభ్యుల తరుపున కృతజ్ఞతలు తెలి పారు. కొన్నేళ్లుగా వ్యవసాయ మార్కెట్ యార్డులో హాకా ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం కొనసాగుతోంది. దీని ద్వారా లక్షల కమిషన్ హాకాకు వెళ్తోంది. అయితే మానకొండూర్ సహకార సంఘంలో ఉన్న రైతులు కేంద్రానికి ధాన్యం తరలిస్తుండంతో నష్టపోతున్నామని మానకొండూర్ సహకార పాలకవర్గ సభ్యులు కేంద్రాన్ని తమకే కేటాయించాలని ఎమ్మెల్యేకు ఇటీవల వినతిపత్రం అందజేశారు. సహకార సంఘానికి కేంద్రాన్ని కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే మంజూరుపత్రం ఇచ్చారు. దీంతో మానకొండూర్ సహకార పాలకవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు

వీణవంక: శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించబోమని జమ్మికుంటరూరల్ సీఐ కిశోర్ అన్నారు. మండలంలోని ఎల్బాక గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మద్యం, డబ్బులు పంపిణీ చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్సై తోట తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నరు.

'కౌశిక్‌రెడ్డికి సీఎం పేరెత్తే అర్హత లేదు'

సైదాపూర్: ఎమ్మెల్యేగా గెలవకుంటే శవయాత్ర, గెలిపిస్తే జైత్రయాత్ర అని ఫ్యామిటీ సెంటిమెంట్‌తో ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి పేరెత్తే అర్హత లేదని డీసీసీ అధికార ప్రతినిధి మ్యాకల రవీందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లంకదాసరి మల్లయ్యతో కలిసి మాట్లాడారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అమ్ముడుపోతాడని, బీజేపీలో చేరతాడని నిస్సిగ్గుగా మాట్లాడడం దారుణమన్నారు. ఏది మాట్లాడినా చెల్లదు, కౌశిక్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని, లేదంటే గుణపాఠం తప్పదన్నారు. ఎంపీ ఎలక్షన్ల తర్వాత నీ పరిస్థితి ఏంటో ఊహించుకొని మాట్లాడాలని హితవు పలికారు.

నీటి ఎద్దడి రాకుండా చర్యలు

వీణవంక: వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటామని ఎంపీవో ప్రభాకర్ అన్నారు. మండలంలోని మామిడాలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం వద్ద చేతిపంపు ఏర్పాటు చేస్తామని తీర్మానించారు. గ్రామంలోని మంచినీటి బావుల్లో చెత్త పడకుండా షాడోనెట్ ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మూల రజిత, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురిపై కేసు

వీణవంక: మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన కర్నె హరీశ్‌తోపాటు స్నేహితుడు అజయ్‌పై అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కులం పేరుతో దూషించారన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. పాత పగలను దృష్టిలో పెట్టుకొని హరీశ్, అజయ్‌పై దాడిచేసి, కులం పేరుతో దూషించారని, హరీశ్ ఫిర్యాదు చేశారు. ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

జమ్మికుంట: మున్సిపల్ పరిధి కొత్తపల్లి 16వ వార్డు ప్రజలు బుధవారం శ్రీనల్ల పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. పంబాలోల్లు వేదమంత్రోచ్ఛరణల మధ్య, హోమం, బలిహరణతోపాటు ప్రత్యేక పూజలు చేశారు. చల్లంగా చూడు తల్లి అని వేడుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



జమ్మికుంట: మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

శ్రీభవానీ శంకరస్వామి ఆలయ కమిటీ

వీణవంక: మండలంలోని ఘన్ముక్కుల గ్రామంలో శ్రీభవానీశంకరస్వామి ఆలయ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కాంతాల రాజిరెడ్డి, కమిటీ చైర్మన్‌గా జిన్నారం శివకుమార్, వైస్ చైర్మన్‌గా గుడిపాటి ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మాటూరి శివశంకర్, కోశాధికారిగా మిడిదొడ్డి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా నాగమల్ల దయాకర్, సహాయ కార్యదర్శిగా కూసన తిరుపతి, ముఖ్య సలహాదారులుగా నాగిడి భవగాన్‌రెడ్డి, మాటూరి సమ్మయ్య, సభ్యులుగా ఎడ్ల రాఘవరెడ్డి, నాగిడి లాక్ష్మారెడ్డి, గుడిపాటి మల్లారెడ్డి, బొంగోని శ్రీనివాస్, రాజుగౌడ్, రమేశ్, గుడిపాటి మల్లారెడ్డి, బ్రహ్మచారి, మిడిదొడ్డి రాజయ్య, గాజుల రాజ్‌కుమార్, శ్రీనివాస్, ప్రవీణ్, కుమార్, రాజురెడ్డి, అనిల్‌రెడ్డి, రమణారెడ్డి, కోమాల్‌రెడ్డి, ఉమెంతుల కొండాల్‌రెడ్డి, ముల్కోజు అనిల్ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు నాగిడి సంజీవ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, నాగిడి రాంరెడ్డి, పాకాల సమ్మిరెడ్డి, మాటురి వీరన్న ఉన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

చొప్పదండి: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఎస్‌బీ డీఎస్పీ మావురం జితేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని రెవెల్లి గ్రామంలోని యూపీఎస్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ... నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఎస్ఐ నుంచి డీఎస్పీ స్థాయికి ఎదిగానని, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో, నిరంతర శ్రమతో, సమయపాలన పాటించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. ఆపదలో ఉన్న పిల్లల రక్షణ కోసం 1098, సైబర్ క్రైమ్ మోసాలకు గురైనప్పుడు 1930, ఎమర్జెన్సీలో డయల్ 100 ఫోన్ చేయాలని సూచించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ముల్కల కుమార్, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, అరుణ, విజయలక్ష్మి, ఇరుగురాల అంజయ్యలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ జితేందర్‌రెడ్డి

వినోద్‌కుమార్‌ను ఎంపీగా గెలిపించాలి

గంగాధర: మండలంలోని గట్టుబుత్కూర్ గ్రామంలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ భార్య మాధవి బుధవారం ప్రచారం చేశారు. గతంలో ఎంపీగా వినోద్‌కుమార్ చేసిన అభివృద్ధి పనులు, ప్రతిమ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. కరీంనగర్ ఎంపీగా వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నవీన్‌రావు, మాజీ సర్పంచ్ కంకణాల విజయేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ భాగ్యలత, నాయకులు గీతారెడ్డి, బోడ్డు మల్లేశం, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, అజయ్, చెంద్రయ్య, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బోయినపల్లి మాధవి

రైతులకు న్యాయం జరిగేలా చేస్తా

రామడుగు: వానాకాలంలో కురిసిన భారీ వర్షాలకు మండలంలోని వెదిరలో కరకట్టకు గండి పడి పంట పొలాల్లో వరదనీరు చేరింది. తహసీల్దార్ భాస్కర్ గండిపడిన ప్రదేశాన్ని బుధవారం పరిశీలించారు. నావులకుంట నుంచి కొత్తకుంటలోకి వెళ్లే వరదనీరు మధ్యలో కరకట్టకు గండిపడి పంట పొలాల్లో నుంచి వెళ్లడంతో భారీగా నష్టపోయామని రైతులు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా గండిని పరిశీలించి మాట్లాడారు. విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రహీమ్, మాజీ ఎంపీపీ వంచ సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాల్లబండి పురుషోత్తం రెడ్డి, నాయకులు పూరెల్ల రత్నాకర్, రాల్లబండి సంతోష్‌రెడ్డిలతో పాటుగా రైతులు పాల్గొన్నారు.



గండి ప్రదేశాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ భాస్కర్

'ఓటమి భయంతోనే బండిపై విమర్శలు'

గంగాధర: ఓటమి భయంతోనే మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ బీజేపీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌పై విమర్శలకు దిగుతున్నారని బీజేపీ ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దూలం కళ్యాణ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడం చేతకాక విమర్శలు చేస్తుందని ఆరోపించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు వద్ద అబద్ధాలు మాట్లాడడం సరికాదన్నారు. బండి సంజయ్‌కుమార్ చేసిన అభివృద్ధి పనులపై శ్వేతపత్రం విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని, వంద రోజుల్లో కాంగ్రెస్ చేసిన పనులపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా అని ప్రశ్నించారు. సమావేశంలో బీజేపీ గంగాధర మండల అధ్యక్షుడు కోల అశోక్, ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, నాయకులు మిట్ట మధు, పెంచాల రాములు, శ్రీపతి రాజేంద్రప్రసాద్, వొడ్నాల రాజు, దయ్యాల ప్రణయ్, అనిల్, భాస్కర్, పర్శరాం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కళ్యాణ్, అశోక్, శ్రీనివాస్, మధు


సమస్యల పరిష్కారానికి హామీ

కరీంనగర్ కార్పొరేషన్: పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని మేయర్ యాదగిరి సునీల్‌రావు హామీ ఇచ్చారు. సమస్యలు పరిష్కరించాలంటూ పారిశుద్ధ్య కార్మికులు సమ్మె బాట పట్టడంతో.. కార్మిక సంఘం నాయకులతో బుధవారం క్యాంపు కార్యాలయంలో చర్చలు జరిపారు. సమ్మెతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దని అన్నారు. ఎన్నికల తర్వాత డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తానని, సమ్మె ఆలోచన విరమించుకోవాలని సూచించారు. ఏరియర్స్‌పై గతంలోనే నిర్ణయం తీసుకున్నామని, ఈ నెలాఖరు లోగా చెల్లిస్తామన్నారు. సమ్మెకు వెళ్తున్నట్లు ప్రకటించిన పారిశుద్ధ్య కార్మికులు విధులకు దూరంగా ఉన్నారు. మేయర్ హామీతో యధావిధిగా విధులకు హాజరవుతున్నట్లు ప్రకటించారు. కార్మిక సంఘం నాయకులు ఎల్. రూప్‌సింగ్, శ్రీనివాస్, సంపత్ తదితరులున్నారు.

రంజాన్ ఏర్పాట్ల పరిశీలన



హుజూరాబాద్: ఏర్పాట్లు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక



దుస్తులు పంపిణీ చేస్తున్న ప్రభాకర్

హుజూరాబాద్: పట్టణంలోని ఈద్గా మైదానంలో రంజాన్ ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికశ్రీనివాస్ పరిశీలించారు. పండగ నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వసతుల కల్పనపై ముస్లిం మతపెద్దల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, నాయకులు ఎండీ ఇమ్రాన్, గఫార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

జమ్మికుంట: పట్టణంలోని ప్రభ ఆర్ట్స్ గ్యాలరీలో రంజాన్ సందర్భంగా నిరుపేద ముస్లింలకు టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. పేదలకు తోచిన సాయం చేయడం సంతోషాన్నిస్తుందని, ప్రతి ఒక్కరూ సామాజిక సేవ వైపు అడుగులు వేయాలని కోరారు.

నియామకం

చొప్పదండి: కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ మైనారిటీ సెల్ ఇన్‌చార్జిగా పట్టణానికి చెందిన మహమ్మద్ వలీఖాన్‌ను నియమించామని ఏఐసీసీ మైనారిటీ సెల్ వైస్‌చైర్మన్ ఫర్మాన్ అజ్మీ తెలిపారు. మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సేవలను వివరించాలని కోరారు. నియామకానికి సహకరించిన నేతలకు వలీఖాన్ కృతజ్ఞతలు తెలిపారు.

రెడ్డి సంఘం కార్యవర్గం



దత్తోజీపల్లి నూతన రెడ్డి సంఘం కార్యవర్గం

రామడుగు: మండలంలోని దత్తోజీపల్లి రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గంట్ల బాపురెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గంట్ల శరత్ చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా సాదు రాజిరెడ్డి, పింగిలి మహేందర్‌రెడ్డి, కార్యదర్శిగా గోపు శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా గోపు రాజిరెడ్డి, ముఖ్య సలహాదారులుగా గంట్ల వెంకట్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా తంగెళ్ల మధుసూదన్‌రెడ్డి, చెన్నూరి శ్రీకాంత్‌రెడ్డి, కోస్న మోహన్‌రెడ్డి, గంట్ల మహేందర్ రెడ్డి, బాపురెడ్డి, మాధవరెడ్డి, నివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వావిలాల శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికయ్యారు.

13న నాటక ప్రదర్శన

రామడుగు: మండల కేంద్రంలో 13న శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటకం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక కళా మండలి రామడుగు వారిచే ప్రదర్శించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 69 ఏళ్లుగా నాటకం ప్రదర్శిస్తున్నామని పేర్కొన్నారు.

15న ఎంపీపీ ఎన్నిక

రామడుగు: ఎంపీపీ ఎన్నిక 15న ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాజేశ్వరీ ఒక ప్రకటనలో తెలిపారు. రామడుగు మండల పరిషత్ అధ్యక్షురాలు కలిగేటి కవితపై ఎంపీటీసీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో ఎన్నిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వెన్నారం ఎంపీటీసీ జవ్వాజి హరీశ్ ఎంపీపీ ఎన్నికయ్యే అవకాశం ఉంది. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు సన్నిహితుడుకావడంతో అధ్యక్ష పదవి దక్కే అవకాశం ఉందని తెలిసింది. ఎమ్మెల్యే నేతృత్వంలో ఎంపీటీసీలు అతనివైపే మొగ్గ చూపుతున్నట్లు సమాచారం. బీఆర్‌ఎస్ ఎంపీపీ పదవిని కాంగ్రెస్ వశం చేసుకునే అవకాశం ఉంది.

బాధ్యతలు స్వీకరణ

రామడుగు: రామడుగు ఇన్‌చార్జి ఎంపీపీగా వైస్ ఎంపీపీ పూరెల్ల రాజగోపాల్‌గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీపీ కలిగేటి కవితలక్ష్మణ్‌పై ఎంపీటీసీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. దీంతో అధికారులు రాజగోపాల్ గౌడ్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా పలువురు ఎంపీటీసీలు, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

యువతి వివాహానికి చేయూత

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామం బేడ బుడిగజంగాలకు చెందిన నిరుపేద అమ్మాయి వివాహానికి నేచర్ యూత్ అసోసియేషన్ సభ్యులు అండగా నిలిచారు. శ్రీవేంకటేశ్వర ఆలయంలో బుధవారం శ్రీవివాహం జరిపించారు. యువతి కుటుంబ సభ్యులు యూత్ అసోసియేషన్‌ను సంప్రదించగా స్పందించారు. వివాహం జరిపించడంతో పాటు భోజనాలు ఏర్పాటు చేయడం పట్ల పలువురు యూత్ సభ్యులను అభినందించారు.

మందుబాబుల ఆగడాలు



రామడుగు: మందుబాబుల ఆగడాలతో రైతులు పంట పొలాల వద్దకు వెళ్లడానికి ఆందోళన చెందుతున్నారు. రాత్రివేళ పొలంగట్లపై మద్యం తాగిన మత్తులో గట్లపైన బీరుసీసాలను పగలగొడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగిలిన సీసా ముక్కలు గుచ్చుకుంటున్నాయని పోలీసులు చర్యలు తీసుకోకపోవడంతోనే ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయని వాపోయారు. పొలాల వద్ద మద్యం తాగే మందుబాబులపైన కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

డంపు యార్డును తరలించాలి

కరీంనగర్: నగర శివారు బైపాస్ రోడ్డులో ఉన్న డంపు యార్డులో నిత్యం మంటలు రావడంతో పరిసర ప్రాంతాల ప్రజలు పొగతో అనారోగ్యానికి గురవుతున్నారని, శ్వాసకోశ సమస్య వస్తోందని, వెంటనే తరలించాలని సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కోతిరాంపూర్, అలకాపురికాలనీ, హౌసింగ్‌బోర్డ్, గణేశ్‌నగర్, హనుమాన్‌నగర్, కట్టరాంపూర్, లక్ష్మీనగర్ ప్రజలు పొగను పీల్చుకోవాల్సిన పరిస్థితి వస్తోందని వాపోయారు. గతంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రూ.15కోట్లతో చెత్తను శుద్ధి చేయడానికి మిషనరీ తెచ్చారు కానీ.. అది మున్నాళ్ల ముచ్చటగానే మూలకు పడిందని ఆరోపించారు. పొగతో విష జ్వరాలు, ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదముందని అన్నారు. ప్రతి ఏటా ఇలా జరుగుతున్నా.. మున్సిపల్ వారికి చలనం లేకపోవడం సిగ్గుచేటన్నారు. అధికారులు స్పందించి మంటలను ఫైరింజన్ల ద్వారా ఆర్పివేసి డంపు యార్డ్‌ను వేరే ప్రాంతానికి తరలించాలని, లేకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



వరి ధాన్యాన్ని వదలట్లేదు..

గన్నేరువరం: అసలే వేసవికాలం... వానరాలకు ఆహారం లభించడం గగనంగా మారింది. రైతులు యాసంగి పంటను నూర్పిడి చేసి కొనుగోలు కేంద్రాలకు తరలించి ఆరబెడుతున్నారు. ఈ క్రమంలో వానరాల కన్ను ధాన్యంపై పడింది. మైలారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ఆరబెట్టిన ధాన్యంపైకి బుధవారం పదుల సంఖ్యలో కోతులు చేరుకొని ఆకలి తీర్చుకున్నాయి. కోతులను అదుపు చేయడం కష్టంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి కుప్పలపై కప్పే టార్పాలిన్ కవర్లను చించేస్తుండటంతో నష్టం జరుగుతోందని వాపోతున్నారు.

సమస్యలు తెలుసుకునేందుకే మార్నింగ్ వాక్

- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్: మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు మార్నింగ్ వాక్‌కు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని పొలంపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లో పర్యటించారు. ఉదయమే వాడవాడలా తిరుగుతూ అందరినీ పలకరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వాటిలో కొన్నింటిని అప్పటికప్పుడే పరిష్కరించగా మిగతావి అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజాపాలనలో భాగంగానే ప్రజల వద్దకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో దొరల పాలన పోయి ప్రజల పాలన వచ్చిందన్నారు. ఏ సమస్య వచ్చినా నేను ఉన్నాననే భరోసా ఇచ్చేందుకు మార్నింగ్ వాక్ చేపట్టినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పోలంపల్లి ఎంపీటీసీ బండారి రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ బుడిగె కొండయ్య, పోలు రాము రమేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు గుంటి మల్లేశం, చిరుతల యాదగిరి, సీనియర్ నాయకులు కొమురయ్య, మెరుగు మోహన్, బుడిగె సంపత్, మనోజ్, అజయ్, శేఖర్, అనిల్, నరేశ్, ఎల్లేశ్, బీరయ్య, ఆశిక్‌పాషా తదితరులున్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

బీజేపీ గెలుపునకు కృషి చేయాలి

తిమ్మాపూర్: మండలంలోని పోరండ్ల గ్రామంలో బీజేపీ నాయకులు బుధవారం సందడి చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ వనవాశీ కళ్యాణ్ పరిషత్ కార్యకర్త, గ్రామానికి చెందిన నాంపెల్లి సత్తయ్య ఆధ్వర్యంలో ఓ పూజా కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జాతీయ నాయకుడు, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి పోల్సాని మురళీధర్‌రావుతోపాటు పలువురు రాష్ట్ర స్థాయి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం మురళీధర్‌రావు మండల నాయకులతో మాట్లాడారు. పేరుపేరునా పలకరించారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. మోదీని మరోసారి ప్రధాని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, ముస్కు ఎల్లారెడ్డి, ఆర్‌ఎంపి రాజేశ్వర్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.



మురళీధర్‌రావుతో నాయకులు

సమావేశాల నిర్వహణకు అనుమతి తప్పనిసరి

హుజూరాబాద్: రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని హుజూరాబాద్ ఆర్డీఓ, సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్.రమేశ్ బాబు అన్నారు. హుజూరాబాద్ శివారు కేసీక్యాంపులోని కార్యాలయంలో బుధవారం ఆయా పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పాటించాల్సిన, అనుసరించాల్సిన నియమ నిబంధనలు వివరించారు. సమావేశాల నిర్వహణ, ప్రచార వాహనాలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్‌బాబు

నిత్యాన్నదాన సత్రం వినియోగించుకోవాలి

ఇల్లందకుంట: మండల కేంద్రంలో ఆర్యవైశ్య నిత్యాన్నదానసత్రాన్ని బుధవారం ఆర్యవైశ్య సంఘం సభ్యుల అధ్యక్షతన తహసీల్దార్, ఆలయ ఈఓల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దర్శనానికి ఇతర రాష్ట్రాలు, చుట్టుపక్కల గ్రామాల నుంచి ఆర్యవైశ్యులు వస్తుంటారని వారికి సేవ చేయాలనే సంకల్పంతో ఆర్యవైశ్యులందరం కలిసి అన్నివసతులతో సత్రం ఏర్పాటు చేశామన్నారు. ఆర్యవైశ్యులందరూ సత్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు ఎలుగూరి రమేశ్, కాసం నాగరాజు, చిదురాల శ్రీనివాస్, సుద్దాల శ్రీనివాస్, దొడ్డ వెంకటేశ్వర్లు, సుదం సత్యం, కంభంపాటి శివశంకర్, గుండ శ్రీనివాస్, రేణికుంటరాజు,కండెం వేణు, ప్రవీణ్‌కుమార్, రవీందర్, ప్రభాకర్, సాంబమూర్తి, కేదారి, సునీల్, దేవునూరి వెంకన్న, చందా శ్రీనివాస్, మాడిశెట్టి రాంబాబు, వెంకటేశ్వర్లు, మహేందర్ పాల్గొన్నారు.



సత్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్యవైశ్య సేవా సమితి సభ్యులు

చలివేంద్రం ఏర్పాటు

శంకరపట్నం: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రముఖ వ్యాపారవేత్త ఓంకారం బుధవారం ప్రారంభించారు. ప్రయాణికులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హనుమంతు, రాజమల్లు, శ్రీనివాస్, సత్తయ్య, సమ్మయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

